వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 15 డిసెంబర్ 2023


### వార్తకు స్పందన

## ప్రయివేట్ క్లీనిక్‌ను సీజ్ చేసిన వైద్యాధికారులు



**చాపాడు, డిశెంబర్ 14, ప్రభాత వార్త**

మండల కేంద్రమైన చాపాడులో గురువారం ప్రైవేటు క్లీనిక్‌ను వైద్యాధికారులు సీజ్ చేశారు. బుధవారం బాలకార్మికుల వైద్యాధికారం కథనంతో అధికారులు స్పందించి క్లీనిక్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఆర్ఎంపీ వైద్యులు నిబంధనలకు అనుగుణంగా వైద్యం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేష్‌కుమార్, డాక్టర్ ఓబులేసు, రాఘవయ్య, సరస్వతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ధనుర్మాసంలో వైష్ణాలయాల దర్శనానికి ఆర్టీసి ప్రత్యేక బస్సులు

**మైదుకూరు డిశంబరు 14,ప్రభాత వార్త**

ధనుర్మాస సంధర్భంగా మైదుకూరు ఎపియస్ ఆర్టీసి మంగళగిరి లక్ష్మీ నరసింహా స్వామి ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామి,అన్నవరం సత్య నారా యణ స్వామి సింహచలం వరాహలక్ష్మీ నరసంహా స్వామి ని దర్శించు కొనుటకు ప్రత్యేకంగా సూపర్ లగ్జరి బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజరు కె.శ్రీని వాసులు తెలిపారు. ఈ సంధర్భంగా ప్రతి శుక్రవారం రాత్రి 10గంటలకు మైదుకూరు నుండి బయలదేరి పై దేవాలయాలు దర్శించుకొని తిరిగి సొమవారం ఉదయం 7గంటలకు మైదుకూరు చెరుకుంటుందని ప్రకటన రూపంలో తెలియ జెశారు. మధ్యలో విజయవాడ కనకదుర్గమ్మ, సింహచల స్వామి దర్శనముం టుందని తెలిపారు. రానుపోను చార్జి 3వేల రూపాయలుంటుందని తెలియ జెశారు. ఏదైన సమాచారం కొరకు 9959225781 పోను చెయవలసినదిగా కొరారు.అదెరోజు వెలాంగిణికి కూడ ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు తెలిపారు.

# సంక్షేమ పథకాలు చూసి జగనన్నను ఆశీర్వదించండి

## వైఏపి నీడ్స్ జగన్‌లో ఎమ్మెల్యే నవాజ్‌బాషా



**మదనపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**

నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి వచ్చేలా ఆశీర్వదించా లంటూ ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. గురువారం రూరల్ మండలంలోని వలసపల్లె గ్రామ సచివాలయ, మున్సిపాలిటి పరిధిలోని సొసైటి కాలనీ-1 సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన వైఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయా ల్లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా పూర్తిగా నెరవేర్చాలన్నారు. మళ్ళీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజలు అన్ని విధాల లబ్ధిపొందుతారన్నారు. అనంతరం రూరల్ మండలంలోని తట్టివారిపల్లె సచివాలయం, వెంకప్పకోట గ్రామాల్లో గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. చిప్పిలి సత్య నారాయణస్వామి గుడివరకు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రసాద్, తహశీల్దార్ మహాబూబ్ చాంద్, పార్టీ కన్వీనర్ కరుణాకర్‌రెడ్డి, నాయకులు తట్టిశ్రీని వాసులురెడ్డి, శివారెడ్డి, మల్‌రెడ్డి, వెలుగుచంద్ర, కోఆప్షన్ సభ్యురాలు శారదారెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

## 164 బస్తాలు స్వాధీనం

**బద్వేలు,డిసెంబర్14 ప్రభాతవార్త**

పట్టణంలోని చెన్నంపల్లె మిట్ట సమీ పంలోని బీసీ కాలనీలో ఓ ఇంట్లో దాచి ఉన్న రేషన్‌బియ్యాన్ని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు దాడులు చేసి స్వాధీనం చేసు కున్నా రు. కడప రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారి షేక్‌మసూంబాష ఆదేశాల మేరకు విజి లెన్స్ అధికారులు దాడులు చేశారు. దాడులలో 164 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకోగా రూ.3,37.315లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రాబడిన సమాచారం మేరకు బీసీ కాలనీలో తనిఖీలు చేపట్టగా సురేంద్ర అనే వ్యక్తి ఆదేశాల మేరకు నడిపి పోలయ్య అనే వ్యక్తి ఈ బియ్యాన్ని నిల్వ ఉంచారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి రేషన్ కార్డుల ద్వారా సేకరించిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచి ఇతర ప్రాంతాలకు రవాణా చేసేందుకు సిద్దంగా ఉంచారు. సమాచారం మేరకు ఆ ఇంట్లో తనిఖీ చేయగా అందులో ఉన్న బియ్యాన్ని స్వాదీన ంచేసుకున్నారు. 164బస్తాల బియ్యాన్ని పంచనామా ద్వారా స్వాధీన పరుచుకుని సీఎస్‌డీటీకి అప్పగించారు. సురేంద్ర నడిపి పోలయ్య అనే వ్యక్తులపై అర్బన స్టేషన్‌లో కేసునమోదు చేసినట్లు విజిలెన్స్ సీఐ ఈదుర్‌బాష, ఏజీ శ్రీనివాసులు తెలిపారు.



# అడవిలో సింగారం..ఊర్లలో గుబుల గుడారం

### ఇది మంగంపేట డేంజర్ జోన్ పట్ల అధికారులతీరు...!





**రాజంపేట,డిసెంబర్ 14,ప్రభాతవార్త**

అడవిలో సింగారం,ప్రజలు నివసించే ఊర్లలో గుబుల గుడారం అన్న చందంగా మంగంపేట ముగ్గురాళ్ళగనుల ఒడ్డున ఉన్న మూడుగ్రామాల పరిస్థితి ఉంది. వీటి పట్ల యుద్ధప్రాదిపదికన,చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరిం చాల్సిన ప్రభుత్వశాఖల అధికారుల తీరు మరీ దారుణంగా ఉన్నట్లు తెలుస్తుంది. కన్న బిడ్డలకు కడుపు నిండా కూడులేక ముంతలెత్తుకొని ఊర్లమీద పడి అడుక్కుంటుంటే,ఉంచుకున్న దానికి బిడ్డలు కావాలని వరానికి వెళ్లిన చందంగా ఉంది.

మంగంపేట డేంజర్ జోన్ పట్ల ప్రభుత్వశాఖల అధికారుల తీరు.ముందు ముగ్గురాళ్ళ సుడిగుండంలో పడి సమస్యలతో శతమతమవుతున్న గ్రామాలలో ఉన్న ప్రజలకు పరిహారం ఇచ్చి పునరావాస గ్రామాలకు తరలించాల్సింది పోయి, వారిని ఎరచూపి అభివృద్ధి పేరుతో సుమారు 100కోట్ల రూపాయలు అడవిలో పోసి సింగారం చేయడం చూస్తుంటే,ఇంతకంటే దారుణం ఎక్కడైనా ఉందా,అసలు ఎవరైనా చూసి వుంటారా, సమస్యలతో బాధపడుతున్న వారిని గట్టెక్కించి సమస్యలు తీరుస్తారా, కమీషన్లకు కక్కుర్తి పడి పొరుగూరి పాలెగాళ్ళైన గుత్తేదారులకు పనులిచ్చి, వారిని జేబులు నింపుకొనేందుకు సహకరించడం చూస్తుంటే ఇంతకంటే దారుణం మంగంపేటలోనే జరుగుతుందా,లేకపోతే ఇంకెక్కడైనా ఉందా, ఇక్కడ అభివృద్ధి కోసం చేస్తున్న అభివృద్ధి పనులు నాశిరకంగా నాణ్యతకు తిలోధకాలుగా ఉన్నాయని, వీటిని పర్యవేక్షించే అధికారులే లేరని ఆగ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వశాఖల అధికారులు గ్రామాలను తరలించకుండా సుమారు 100కోట్లు రూపాయలు అడవిలో పోయడం చూస్తుంటే అడవిన కాచిన వెన్నెలలా ఉన్నట్లుంది.అసలే ఊర్లను కాళి చేసి వారికి నివాసాలు ఏర్పరచి ఆ తర్వాత వారికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించడం సహజం. అయితే ఆలూ లేదు, సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్న చందంగా,గత ఆరు నెలల నుంచి అందరిని ఒప్పించి ఇళ్ల ప్లాట్లే పంచలేదు. దీనికితోడు పరిహారం ఇవ్వలేదు.అసలు వాళ్లందరు ఈ ప్రాంతాలకు వస్తారో,రారో కూడా తెలియదు. ఇప్పటికే పలుమార్లు పలు రకాలుగా చెప్పిన వినకుండా ఒకరికి మేలు,మరొకరికి కీడు అనేవిధంగా,గ్రామాలలోని ప్రజల మధ్య విబేధాలు తీవ్ర స్థాయిలో నడుస్తున్నట్లు తెలుస్తుంది.వీరితో జిల్లా స్థాయి అధికారులు తల పట్టుకుంటుంటే,ఇదే అదునని సంధిట్లో సడెమియా అన్న చందంగా,పనులు ఒప్పించుకున్న పొరుగూరు పాలెగాళ్ళైనా గుత్తేదారులు నాశిరకంగా పనులు చేసి కోట్ల రూపాయలు దండుకుంటున్నట్లు తెలుస్తుంది. మంగంపేట పంచాయతీలో ఏ పనులు జరిగిన పంచాయతీలో ఉన్న నాయకులే చేసేవారు.అత్యంత కోట్ల విలువతో కల్గిన పనులను వేరే జిల్లాకు చెందిన వారికిచ్చీ వారివద్ద భారీగా కమీషన్‌లు తీసుకొని,తర తరాలు గా నివసించే మాగ్రామాలలో ఇలాంటి నాశిరకం పనులు చేయించడం సరైంది కాదని కూడా పంచాయితీలోని నాయకులు అనుకుంటు న్నట్లు తెలుస్తుంది. ఈ పునరావాస గ్రామాలలో చేస్తున్న అభివృద్ధి పనులు పట్ల విజిలెన్స్ అధికారులుకు కూడా ఫిర్యాదు చేస్తారన్నట్లు కూడా తెలుస్తుంది.ప్రస్తుతం అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేసే నిధులకు మరో 100 కోట్లు అదనంగా పెట్టి ఉంటే మూడు గ్రామాలకు పరిహారం అందించి,తరలించడం కూడా జరిగిందని అనుకుంటున్నారు. గ్రామాలు తరలించేందుకు డబ్బులు లేవని ఎంతో కాలం జరిపిన, ప్రభుత్వశాఖల అధికారులు, సంస్థ యాజమాన్యం,ఇళ్ళు లేని అడవిలో నిధులు కేటాయించడం ఆంతర్యం చూస్తుంటే అంతుబట్టడం లేదనే తెలుస్తుంది.

# విద్యుత్‌ను పొదుపు చేయండి : కలెక్టర్

**కడప డిసెంబర్ 14, ప్రభాతవార్త**

విద్యుత్ చాలా విలువైనదని, దానిని పొదుపుగా వినియోగించి.. వృధాను అరికట్టాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు కడప నగర మేయర్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంధన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమం.. భవిష్యత్తు తరాలకు వనరులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలకు ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను 14 డిసెంబర్ నుంచి 20 డిసెంబర్ వరకు జరుపుతున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ఇంధనాన్ని పొదుపు చేయాలని, విద్యుత్ శాఖ వారు తెలుపుతున్న చిట్కాలు పాటించి విద్యుత్ ఆదా చేయాలని పిలుపునిచ్చారు. ఎస్పీడీసీఎల్ ఎస్ రమణ మాట్లాడుతూ... జిల్లా ప్రజలలో విద్యుత్ ఆదా యొక్క అవసరాన్ని, వనరుల పరిరక్షణ గురించి అవగాహన పెంపొందించేందుకు విద్యుత్ పరిరక్షణ వారోత్సవాలను చేపడుతున్నట్లుగా తెలిపారు. ప్రతి ఇంటిలో లైట్లు, ఫ్యాన్లు, ఎలక్ట్రిక్ కుక్కర్, ఏసీ, ఫ్రిడ్జ్, గీజర్, వంటి విద్యుత్ ఉపకరణాలను ఉపయోగించేటప్పుడు విద్యుత్ శాఖ వారు ఇచ్చిన చిట్కాలను పాటించి విద్యుత్తును ఆదా చేయడంతో పాటు విద్యుత్ బిల్లులను తగ్గించుకోవచ్చని తెలిపారు. విద్యుత్ ఆదా చేయడం వలన ఇంధన డిమాండ్ తగ్గి తద్వారా బొగ్గు, చమురు, గ్యాస్ వాడకము తగ్గి వాతావరణంలో కర్బన రసాయన కాలుష్యాలను తగ్గించవచ్చన్నారు. భవిష్యత్ లో భావి తరాల వారికి వెలుగులు అందిచడం కొరకు ప్రతి ఒక్కరు బాధ్యతతో విద్యుత్ పొదుపు చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమము లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్) హరి సేవ్య నాయక్, విజిలెన్స్ ఇన్స్పెక్టర్ భాస్కర రెడ్డి విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధి పనుల సామాజిక తనిఖీపై గ్రామసభ

### పంచాయతీ తీర్మాణం లేకుండానే పనులు ఎలా చేపడతారంటూ ప్రజా ప్రతినిదులు అధికారుల నిలదీత



**కలికిరి, డిసెంబరు 14, ప్రభాతవార్త:**

మండలంలోని పత్తేగడ పంచాయతీలో గురువారం ఉపాధి హామీ పనుల పథకంపై సామాజిక తనిఖీ గ్రామ సభ జరిగింది. పత్తేగడ పంచాయతీలో గత ఏప్రిల్ 2022 నుంచి ప్రస్తుతం 31 మార్చి నెల 2023 వరకు పంచాయతీలో జరిగిన 131 పనులు రూ.80లక్షల వ్యయంతో పనులు చేపట్టడం జరిగింది. ఆ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ అధికారులు గత వారం రోజులుగా ఎస్ఆర్‌పీ భాస్కర్, డీఆర్పీ బొమ్మప్ప పర్యవేక్షణలో పనులను పరిశీలించారు. గ్రామాల్లో పర్యటిస్తూ నేరుగా కూలీల వద్దకే వెళ్లి పనుల వివరాలను, బిల్లులను అడిగి తెలుసుకున్నారు. ఈ పనులకు సంబంధించి డీఆర్పీ బొప్పప్ప గ్రామ సభలో వివరించడం జరిగింది. దీంతో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, పలువురు పంచాయతీలలో ఉపాధి హామీ పథకం పనులు, పంచాయతీ తీర్మానం లేకుండానే పనులు ఎలా చేపట్టారని ఉపాధి హామీ పథకం అధికారులను నిలదీశారు. అంతేకాకుండా పంచాయతీలలో కొందరు దివ్యాంగులు ఉపాధి పనులు చేయకుండానే వారి పేర్లు మస్టర్‌లో పెట్టి పనులు చేసినట్లు బిల్లులు పెట్టడం ఎంత వరకు సమంజసమని అధికారు లను గ్రామ సభలో ప్రశ్నించడం జరిగింది. దీంతో గ్రామసభలో కొంత సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం అధికారులు మాట్లాడుతూ ఇక నుంచి ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ప్రజా ప్రతిధులకు, స్థానిక ప్రజలకు చెప్పడం జరిగింది. దీంతో వివాదం కొంత వరకు సద్దుమనిగింది. కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ భాస్కర్, ఏపీవో సుజాత, టెక్నికల్ అసిస్టెంట్ మనోహర్, స్థానిక ఎంపీటీసీ కృష్ణయ్య, పంచాయతీ వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి హిమబిందు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### అంగన్వాడీలను మోసం చేసిన

# ముఖ్యమంత్రిని గద్దె దింపాలి

### అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రమేష్ రెడ్డి





**రాయచోటి,డిసెంబర్14, ప్రభాత వార్త :**

అంగన్వాడీలను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ ను గద్దె దింపాలని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్త నివదిక సమ్మెకు మాజీ ఎమ్మెల్యే రాయచోటి టిడిపి ఇంచార్జి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి సంఘీబావం తెలిపారు. అంగన్వాడీ ఐసీడీయస్ కార్యాలయం వద్ద చేస్తున్న నిరసన లో గురువారం ఆయన పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతన రూ.26వేలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలకు పెంచాలని, సుప్రింకోర్టు తీర్పు ప్రకారం గ్రాల్యూటీ అమలు చేయాలని మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చాలని మినీ వర్కర్లకు ప్రమోషన్లు కల్పించాలని ప్రమోషన్ వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలని ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షెన్ ఇవ్వలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ మంజూరు చేయాలని, సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని తదితర డిమాండ్లు సరైనవే నని ప్రభుత్వం తక్షణం వాటిని అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, రాయచోటి పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాధర్ వల్లీ, రాయచోటి మండల అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు సుబ్బయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీల సమ్మెకు

# యల్లటూరు శ్రీనివాస రాజు సంఘీభావం



**రాజంపేట,డిసెంబర్ 14,ప్రభాతవార్త:**

తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గత మూడు రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు చేస్తున్న రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెకు మాజీ డిఆర్డిఏ అధికారి,రాజంపేట జనసేన నాయకుడు యల్లటూరు శ్రీనివాసరాజు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీలు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద చేస్తున్న నిరసనలో గురువారం శ్రీనివాసరాజు పాల్గొని తన సంపూర్ణ మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ 5 లక్షలకు పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని,మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చాలని,మినీ వర్కర్లకు ప్రమోషన్లు కల్పించాలని,ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలని, ఆఖరి వేతనంలో 50శాతం పెన్షన్ ఇవ్వాలని,వేతనంతో కూడిన మెడికల్ లీవ్ మంజూరు చేయాలని,సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలని,సర్వీసులో ఉండి మృతి చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని...తదితర డిమాండ్లపై అంగన్వాడీలు చేస్తున్న సమ్మె న్యాయపరమైనదని అన్నారు. న్యాయపరమైన అంగన్వాడీల డిమాండ్లు నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు.అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేవరకు అంగన్వాడీలకు జనసేన అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో.. రాజంపేట జనసేన నాయకులు ఆకుల చలపతి,నాసర్ ఖాన్,పివిఆర్ కుమార్,చౌడయ్య,అభి గారి గోపాల్,కాపు సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ బాబు,మరియు జనసేన పార్టీ రాయలసీమ కోఆర్డినేటర్ కుప్పాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ విజయ్‌రామరాజు





కడప డిసెంబర్ 14, ప్రభాతవార్త

జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులను నిర్దేశించిన లక్ష్యం మేరకు గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రెవెన్యూ, రీసర్వే, ఎంపిఎఫ్సి గోడౌన్లకు భూ కేటాయింపు, వ్యవసాయం, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, హౌసింగ్, ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం, పీఆర్ %ఆ% ఆర్డీ ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ - వేజ్ జనరేషన్, జల్ జీవన్ మిషన్ తదితర అంశాలపై.. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ తోపాటు..జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని... జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని... లక్ష్యం దిశగా త్వరితగతిన ఇండ్లను పూర్తి చేయించాలన్నారు. జిల్లాలో జరుగుతున్న ప్రయారిటీ బిల్డింగ్స్ నిర్మాణంను వేగవంతం చేయాలన్నారు. రబీ సీజన్ లో సాగులో ఉన్న పంటల సస్యరక్షణ చర్యలను క్షేత్ర స్థాయిలో వ్యవసాయాధికారులు పరిశీలించి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. "ఆడుదాం ఆంధ్రా" క్రీడా పోటీలపై విస్తృతంగా అవగాహన కల్పించి.. క్రీడాకారులను, ప్రేక్షకులను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ కేసులపై దృష్టి పెట్టాలని.. హైరిస్క్ గర్భవతులకు సకాలంలో వైద్య సేవలు అందాలన్నారు. బాలింతలు, కౌమార బాలికలకు రక్తహీనత లేకుండా ప్రణాళిక ప్రకారం పౌష్టికాహారం, మందులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా.. బాల్య వివాహాలను అరికట్టే చర్యలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి.. చర్యలు చేపట్టాలన్నారు. అలాగే జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రెఫరల్ కొరకు గుర్తించిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి చికిత్స అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్‌చార్జీలకు వ్యతిరేకంగా నిరసన దీక్ష




మైదుకూరు డిశంబరు 14,ప్రభాత వార్త

విధ్యుత్ చార్జీల పెంపునకు వ్యతీరేఖంగా గురువారం నంద్యాల రోడ్డులోని విధ్యుత్ కార్యాలయం ముందు బిజెపి నాయకులు నిరసన దీక్ష చెపట్టారు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాచునూరు సుబ్బరాయుడు ఆద్వర్యంలో జరిగిన దీక లో బిజెపి జిల్లా అధ్యక్షులు వంగళి శశిభూషణ్ రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 8సార్లు విధ్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై పెను భారం మోపుతూ వారి నడ్డి విరుస్తున్నారె తప్ప ప్రజలకు చెసిందేమిలేదన్నారు,విధ్యుత్ పైన అవగాహన లేక ప్రజలపై భారం మోపుతున్నారన్నారు,కేంద్ర ప్రభుత్వం యునిట్ రూ 4:50పైసలకు కరెంటు ఇస్తుంటె రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు కంపెనీలనుండి 26రూపాయల రేటు పెట్టి కొనడం ప్రజల మీద భారం మోపడం కాదా అని ప్రశ్నించారు, పాదయాత్రలో రైతులకు రైతు భరోస 12 వేల5వందలు ఉస్తామని చెప్పి ఈరోజు కేంద్ర ప్రభుత్వం డబ్బులు కలిపి 13వేల 5వందలు రైతులను మోసం చేయడం కాదాఅన్నారు, రైతులకు పగటిపూట 9గంటల కరెంటు ఇవ్వాలని అలాగే రేటు తగ్గించాలని డిమాండు చేశారు, దేశ వ్యాప్తంగా అనేక కంపనీలు సోలార్ మరియు పవన్ విధ్యుత్ ప్లాంట్లు నెలకొల్పడానికి ముందుకు వస్తుంటె మీరు ఒప్పందాలు రద్దు చెసుకొవడం వలన విధ్యుత్ కొరత వచ్చిందని గుర్తు చెశారు,జగన్ మోహన్ రెడ్డి మీకు నిజంగా పేదలపైన దయ ఉంటె వెంటనే విధ్యుత్ చార్జీలను తగ్గించాలని కోరారు,ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు కర్నాటి యల్లారెడ్డి, ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఉపాధ్య క్షురాలు లక్ష్మిదేవి,చాపాడు మండల అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, రామక్రిష్ణ,చంద్ర ఓబుళరెడ్డి,రాజమోహన్ రెడ్డి,ప్రతాప్‌రెడ్డి,అన్నపురెడ్డి శేఖర్‌రెడ్డి బిజెపి కార్యకర్తలు రైతులు పాల్గోన్నారు.

# డయల్ యువర్ డియం

మైదుకూరు డిశంబరు 14,ప్రభాత వార్త :

మైదుకూరు డిపో నందు శనివారం 16వ తెదీన ఉదయం 11 గంటల నుండి 12గంటల వరకు'డయల్ యువర్ డియం ప్రోగాం ఉంటుందని డిపో మేనేజరు కె.శ్రీనివాసులు తెలిపారు.కావున ప్రయాణికులు తమ సమస్యలు మరియు పిర్యాదులను పైన తెలిపిన సమయంలొ 9959225781 పోను ద్వార తెలియజెయవలసినదిగా ప్రకటనలో కోరారు,

# అంగన్వాడీ సెంటర్ల స్వాధీనం దుర్మార్గపు చర్య

## రైతుసేవాసమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ



చాపాడు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

అంగన్వాడి సెంటర్లను స్వాధీనం చేసుకోవడం దుర్మార్గపు చర్య అని రైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి రమణ తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యల పరి ష్కారం కోసం చేస్తున్న ఆందోళన 3వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆందోళన చేస్తున్న అంగ న్వాడి కార్యకర్తల యూనియన్ నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరప కుండా సెంటర్ల బీగాలను తొలగించి స్వాధీనం చేసుకోవడం సరైంది కాద న్నారు. భయపెట్టి వారి ఉపాధిని బలవంతంగా లాక్కోవడంతో ఉపాధి కోల్పో యిన వారు అధికారాన్ని ఊడగొట్టేందుకు వెనుకాడరని హెచ్చరించారు. కావున ప్రభు త్వం న్యాయమైన కోర్కెలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గంగావతి, చాపాడు యూని యన్ నాయకులు సుజాత, మహాలక్ష్మి, శ్రీదేవి, సరస్వతితో పాటు పలు గ్రామాల అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# పశువుల పాకలను శుభ్రంగా ఉంచుకోవాలి



ముద్దనూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి

ముద్దనూరు మండలంలోని ఓబుళపురం గ్రామంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరంను నిర్వహించినట్లు పశువైద్యాధికారి వాసా శ్రీనివాస తెలిపారు. అలాగే గ్రామములో వ్యాధి బారిన పడిన ఆవులకు, గేదెలకు, దూడలకు ఉచిత వైద్యం చేయడం జరిగింది. రక్త నమూనాలను, ముక్కు నోటి స్వాబ్స్ నమూనా లను సీఏడిడిఎల్ జమ్మలముడుగు వారు సేకరించారు. వాటిని పరీక్షించి వ్యాధి నిర్ధారణ త్వరలో చేస్తామని పేర్కొన్నారు. పాడి రైతులు వారి పశువుకు ఽవారి ఇంటివద్ద అత్యవసర వైద్యం కొరకు 1962టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేస్తే వారి ఇంటివద్దే పశువైద్యము అందించబడునని తెలిపారు. పాడి రైతులు వారి పశువులకు పశువుల కొట్టాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పశువులు దోమలకాటుకు గురికాకుండా పశువుల కొట్టాలలో వేపాకు పొగవేయాలని తెలిపారు. పశువుల పాకాల చుట్టు నీరు, మురికి నిలవకుండా చూడాలన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



ముద్దనూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి

ముద్దనూరు మండలంలోని చిన్నదుద్యాల గ్రామం సమీపంలోని జిఎన్ఎస్ ప్రధాన కాలువ నందు గురువారం సాయంత్రం గుర్తు తెలి యని మగ మృత దేహం ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే సంఘటనా స్థలా నికి ఎస్ఐ చంద్రమోహన్ సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. సుమారు 35 సంవత్సరాలు వయస్సు ఉండవచ్చని అని, హత్య, ఆత్మాహత్య అని దర్యాప్తుచేయాల్సి ఉందని, మృత దేహం పూర్తిగా కూలి పోయి ఉన్నందున నేడు పోస్టుమార్టం ఇక్కడే నిర్వహిస్తామని ఎస్ఐ తెలిపారు.

# రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు భరోసా



ప్రొద్దుటూరు డిశెంబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల భవిశ్యత్తుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు భరోసా కల్పిస్తారని టీడీపీ ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మౌనికారెడ్డి, సోదరి హరితారెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రొద్దుటూరు మండ లం శ్రీనివాసపురం, గోపవరంలో నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సంబంధించిన కరపత్రాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో మల్లెల భాస్కర్ రెడ్డి, గురివిరెడ్డి, వెంకటేష్‌యాదవ్, కాల్వకట్ట కిట్టు, పుల్లయ్య, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి తాటిశ్రీనివాసులుయాదవ్, తమ్మిశెట్టి శ్రీనివాసులు, కెవి కృష్ణారెడ్డి, హోటల్ మధు, మార్తల ప్రతాప్‌రెడ్డి, పట్నం మాబాష, పెన్నానగర్ మజీద్, మేరువ మూర్తి, శివ నరసింహులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి

## మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్, డిశెంబర్ 14, ప్రభాతవార్త

అంగన్వాడి వర్కర్ల సమ్మెపై ప్రభుత్వం వెంటనే స్పందించి వారి డిమాండ్లను నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డులోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ గత కొన్ని రోజులుగా వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మెబాట పట్టిన ప్రభుత్వం వారితో సంప్రదింపులు జరిపి వారి సమ్మె ఉపసం హరించే చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించకపోతే తెలుగుదేశం పార్టీ వారి డిమాండ్లను న్యాయబద్ధంగా నెరవేర్చు తా మని వివరించారు. ప్రొద్దుటూరు వన్‌టౌన్ సబ్ఇన్స్‌పెక్టర్ హైమావతిపై దాడి చేసిన వ్యక్తులను పోలీసులు పట్టుకోకపోవడం దారుణమైన చర్య అని, పోలీస్ అధికారిపైనే దాడులు జరిగితే ఉన్నతస్థాయి పోలీస్ అధికారి స్పందించకపోవడం పోలీస్ వ్యవస్థకే సిగ్గుచేటన్నారు. దాడి జరిగిన అధికారి హైమావతి ఇలాంటి వారి దగ్గర పనిచేయడం కంటే లూప్‌లైన్ లేదా రైల్వే డిపార్ట్మెంట్‌కు బదిలీ చేసుకొని ప్రశాంతంగా విధులు నిర్వహించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పురపాలిక మాజీ వైస్‌చైర్మెన్ చౌడం వెంకటకొండయ్య, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు పాల్గొన్నారు.

# ఎస్సై హైమావతిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి




ప్రొద్దుటూరు అర్బన్, డిశెంబర్ 14, ప్రభాతవార్త

బీసీ అధికారి ఎస్సై హైమావతిపై దాడి చేసినవారిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళీ డిమాండ్ చేశారు.స్థానిక ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారిపైన దాడులు చేస్తే ఇంతవరకు పట్టుకోకపోవడం దారుణం అన్నారు. ఆ అధికారి బీసీ అయినందుకే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, బీసీ వర్గ కులస్థులలో అనుమానం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఒక బీసీ ఉన్నత మహిళా అధికారిపై దాడులు చేస్తే స్పందించ లేని యంత్రాంగం సామాన్యులకు ఏ మాత్రం భద్రత కల్పిస్తున్నారో అర్థం అవుతుందన్నారు. నిజాయితీగా పనిచేసే అధికారులు తమ మాట వినకపోతే అధికార పార్టీ నాయకులు తన అనునూయలతో దాడులు చేయడం, లేక లూప్‌లైన్‌లోకి పంపడం జరుగుతుందన్నారు. దాడి చేసిన వారిని అరెస్ట్‌చేయని పక్షంలో ఈ ప్రభుత్వం బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసైనికులు బాలకృష్ణారెడ్డి, వాసుదేవ్, రాఘవ, చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# వన్ ఛాన్స్ వైసీపీకి.. వన్‌టైం సెటిల్‌మెంట్..

## – 2024లో జనం జడ్జిమెంట్




కడప వైద్యవిభాగం, డిసెంబరు 14, ప్రభాతవార్త

తెదేపా కార్యాలయంలో తెలుగు యువత నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జియావుద్దీన్ మాట్లాడుతూ 2019 ఎన్నికల వేళ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, అన్ని విభాగాల్లో ఖాళీలు ఉన్న 2,30,000 ఉద్యోగాలను భర్తీ చేస్తామని వాగ్దానం చేసి నిరుద్యోగులకు ఆశ చూపి అధికారంలోకి రాగానే వాటిని గాలికి వదిలేశారన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలైనా జాబ్ క్యాలెండరు విడుదల చేయకపోతే ప్రధాన ప్రతిపక్షమైన తెదేపా తాము నిరుద్యోగులకు అండగా నిరసనతలతో ప్రభుత్వాన్ని నిలదీస్తే వైసీపీ ప్రభుత్వం జాబ్ క్యాలెండరు విడుదల చేస్తున్నామని నారా హంగామా చేసింది. కానీ చేయ లేదన్నారు. రాష్ట్రంలో దాదాపు 77,96,889 ఉపాధి హామీ కార్డులను జగన్‌రెడ్డి ప్రభుత్వం తొలగించిందని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖామంత్రి సాధ్వినిరంజన్ జ్యోతి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో వెల్లడించారు. బూట కపు హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభు త్వాన్ని ఆ నెలల్లో రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగు యువ నాయకులు ప్రసాద్‌రెడ్డి, జహంగీర్, వెంగల్‌రెడ్డి, ఇమ్రాన్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రొద్దుటూరు అర్బన్, డిశెంబర్ 14, ప్రభాతవార్త

డిశెంబర్ 18, 19వ తేదీలలో జరుగుతున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కడప జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ప్రొద్దుటూరు పట్టణం కార్యదర్శి సురేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం ప్రొద్దు టూరు శారత జూనియర్ కాలేజ్‌లో మహాసభ పోస్టర్లను వారు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, భాస్కర్, గుర్రప్ప, సుబ్బయ్య పాల్గొన్నారు.

# అక్రమ కేసులు పెడితే సహించం

## – పోలీసులు పద్ధతి మార్చుకోవాలి

## –బీసీవై పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి డేవిడ్

కడప వైద్యవిభాగం, డిసెంబరు 14, ప్రభాతవార్త

పుంగనూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికార అండ చూసుకొని పోలీసులు అధికారులు సాధారణ మహిళలు, ప్రజలు, రైతులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోమని బీసీ యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి పి.డేవిడ్ హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీసులు పద్ధతి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, మహిళలు అని చూడకుండా రాత్రి 9 గంటల సమయంలో అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో నిర్బంధించడం ఏ రాజ్యాంగంలో ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం మహిళల కోసం యువత కోసం అధినేత రామచంద్ర యాదవ్ నేతృత్వంలో బీసీవై పార్టీ ఎంత వరకైనా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అధికార పార్టీ నాయకులు పోలీసులని అడ్డం పెట్టుకొని సామాన్య ప్రజలపై కేసులు పెట్టించడం మంచి పద్ధతి కాదని అధికారం శాశ్వతంగా ఉండదని గుర్తు చేశారు.

# అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన చిహ్నాన్ని తొలగించండి

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషన్ రెడ్డి

ఖాజీపేట డిసెంబర్ 14, ప్రభాతవార్త



పట్టణంలో బస్టాండ్ సర్కిల్ నందు ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఒక మతా నికి చెందిన చిహ్నాన్ని తొలగించా ల్సిందే అని లేకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని జిల్లా బీజేపీ అధ్యక్షుడు శశిభూషన్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం బస్టాండ్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన గుర్తుని ఆయన పరిశీలించి తదనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ఖాజీపేట నడి బొడ్డున గల ఆర్అండ్‌బి రహదారి మీద ఎటువంటి అనుమతులు లేకుండా ఒక మతానికి సంబంధించిన చిహ్నాన్ని ఏర్పాటు చేయడానికి భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది అని,ఒకపక్క జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహం కనిపించ కుండా ఒకపక్క ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం అసువులు బాపిన పొట్టిశ్రీ రాములు విగ్రహం కనిపించకుండా ఈ మతపరమైన చిహ్నం ఏర్పాటు చేయడాన్ని భార తీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఎటువంటి అనుమతులు తేకుండా ఏర్పాటు చేసిన చిహ్నాన్ని వెంటనే తొలగించాలని ఈ చిహ్నం ఇక్కడే ఉంటే హిందువుల మనోభావాలు సైతం దెబ్బతింటాయని కచ్చితంగా వెంటనే చిహ్నాన్ని తొలగించాలని రహదారి మీద ఏదైనా విగ్రహం ఏర్పాటు చేయాలంటే సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం జిల్లాకు సంబంధించి కలెక్టర్ చైర్మన్‌గా కమిటీ ఉంతుంది వారి అనుమతి లేకుండా ఇలా ఏర్పాటు చేయడానికి వీల్లేదనీ శనివారం లోపల చిహ్నా న్ని తీయకపోతే తాము పెద్ద ఎత్తున రాస్తారోకో, ధర్నాలు చేస్తా మన్నారు. మైదు కూరు బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బ రాయు డు మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి ఒక మతానికి సంబం ధించి చేసిన పని కరెక్ట్ కాదని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ కడప జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బ రాయు డు, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి,జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఖాజీ పేట బీజేపీ సీనియర్ నాయకులు మద్దూరి హరి భాస్కర్ రెడ్డి సంఘం అధ్య క్షుడు మంచాల రాజశేఖర్ రెడ్డి, ఖాజీపేట మాజీ ఎంపీటీసీ గంగిరెడ్డి విజయ్ భాస్కర్ రెడ్డి, బ్రహ్మంగారి మఠం బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రఓబు రెడ్డి, ఖాజీపేట బీజేపీ మండల అధ్యక్షుడు అజయ్‌కుమార్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రాలను స్వాధీనం చేసుకున్న సచివాలయ అధికారులు



రాజుపాళెం, డిశంబరు14,ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గురువారం అంగన్‌వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ఎంపిడిఓ వెంకటరెడ్డి ఆద్వర్యంలో గ్రామసచివాలయ అధికారులు తాళాలు బద్దలుకొట్టి స్వాధీనం చేసుకున్నారు.అంగన్‌వాడి కార్య కర్తలు, ఆయాలు మూడురోజులుగా సమ్మె చేస్తున్న సందర్బంగా ప్రభుత్వం ఈ చర్యలకు దిగింది. ఈ సందర్బంగా ఎంపిడిఓను వివరణ కోరగా అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందుతున్న ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు కుంటుబడకుండా ప్రత్యాన్మయంగా గ్రామసచివాలయాల అధికారులు, మహిళా సంఘాల ప్రతి నిధులు కలిసి గర్బంవతులు,బాలింతలకు అందించే సేవలను అందించుటకు శుక్రవారం నుండి చర్యలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.మండల సరిధిలోని 15 గ్రామ పంచాయితీలలో పంచాయితీ కార్యదర్శులు,రెవిన్యూ కార్యదర్శులు అన్ని శాఖల సచివాలయఅధిరాలు 48 అంగన్‌వాడి కేంద్రాలను స్వాధీనం చేసుకొని అందులోని సరుకులు వివరాలను నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటాం

## – మృతుని కుటుంబానికి రూ.2.50లక్షలు ఆర్థిక సాయం



కడప వైద్యవిభాగం, డిసెంబరు 14, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటామని భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రామలింగారెడ్డి, అధ్యక్షులు ఎల్లారెడ్డి, వెంకటయ్య, రాజేంద్ర అన్నారు. గురువారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ గత నెల భవనం నిర్మాణ కార్మికుడు మునికుమార్ కూలి పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణించడం జరిగిందని పేర్కొన్నారు. మునికుమార్ కుటుంబ సభ్యులు అమ్మ ప్రభావతమ్మ, భార్య రమణమ్మకు కాంట్రాక్టర్ జయ రామి రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘంలోని 60 మంది మేస్త్రీల సహకారంతో రూ.2.50లక్షలు ఆర్థిక సాయం అందించామన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వారిని ఆదుకోవడంలో సంఘం సభ్యులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ట్రెజరర్ చెన్నయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వ్యాపారులను ఇబ్బంది పెట్టడం వైసీపీ నాయకులకు తగదు




ప్రొద్దుటూరు అర్బన్, డిశెంబర్ 14, ప్రభాతవార్త

వ్యాపారులను ఇబ్బంది పెట్టడం తగదని ప్రొద్దుటూరు నియోజికవర్గం టీడీపీ ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక టీబీ రోడ్డులోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ప్రొద్దుటూరు వ్యాపారరీత్యా దేశవ్యాప్తంగా పేరెన్నికగని రెండవ ముంబైగా ఖ్యాతి నెక్కిందని, అలాంటి ప్రొద్దుటూరులో అధికార పార్టీకి అను కూలంగా లేని వారిపై ఐటి, జీఎస్టీ అధికారులు దాడులు చేస్తున్నారని, ఇది వ్యాపారులకు ఇబ్బందికరమైన పరిస్థితి అన్నారు. ఇటివల పట్టణంలో ఒక షాపింగ్‌మాల్ ప్రారం భోత్సవ సమయంలో ట్రాఫిక్ స్థంబించేలా పోలీసులే వ్యవహరించారన్నారు. ఇలాంటి మాల్స్ ప్రవేశంతో చిరు వ్యాపారులు ఇబ్బందులకు గురౌతున్నార న్నా రు. తనకు రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే శాంతి యుత ప్రొద్దుటూరును ఏర్పాటుచేయడంతో పాటు వ్యాపారులు స్వేచ్ఛగా వ్యాపా రం చేసుకునే అవకాశం కల్పిస్తానని వివరించారు. కార్పొరేట్ సంస్థలను తాను ఏనాడు ప్రోత్సహించనని స్పష్టం చేశారు.

## మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపిన అంగన్‌వాడీలు



తంబళ్లపల్లె, డిసెంబరు 14, ప్రభాతవార్త:

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత రెండు రోజులుగా నిరవధిక సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలు గురువారం మోకాళ్లపై నిలబడి నిరసన కార్యక్రమం ఎనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలతో పాటు జీవితంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాటివిటీ పంపిణీ, సర్వీస్‌లో అంగన్‌వాడీ చనిపోతే ఆ ఇంట్లో ఒకరికి ఉదోనయగం ఇవ్వాలని ఇంకా పలు సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తమ కోరికలు నెరవేర్చాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉదయం నుంచి అంగన్‌వాడీలు, ఐసీడీఎస్ కార్యాలయం ముందు మోకాళ్లపై నిలబడి తమ డిమాండ్ల సాధనపై నినాదాలు చేసి అనంతరం తమ సమస్యల వినతిపత్రాన్ని కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## టీడీపీ మేనిఫెస్టో ప్రతి గడపకు చేరవేస్తాం

– టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి

తంబళ్లపల్లె, డిసెంబరు 14, ప్రభాతవార్త:

జాతీయ తెదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోలోని ప్రజా రంజక పథకాలను మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు మండలంలో ప్రతి గడపకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కోసువారిపల్లె పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాబోయే రోజుల్లో ఈ అవినీతి వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని ప్రజలు అన్ని గమనిస్తున్నారని తంబళ్లపల్లె నియోజకవర్గంలో తిరిగి తెదేపా జెండా రెపరెపలాడించే వరకు విశ్రమించేది లేదన్నారు. మారుమూల గ్రామాల ప్రజల సైతం తెదేపా వైపు ఉన్నారని సీఎంగా చంద్రబాబునాయుడును, ఎమ్మెల్యేగా శంకర్ యాదవ్ విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. మండలంలో తెదేపా సంస్థాగత కమిటీలు, బూతు కమిటీల సభ్యుల సహకారంతో ప్రజల్లో చైతన్య కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ ప్రజాప్రతినిధులు, తెలుగు యువత, బూతు కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే క్రిమినల్ చర్యలు

–ఎస్సై ఎస్.కే రహీముల్లా




కలికిరి, డిసెంబరు 14, ప్రభాతవార్త:

వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే క్రిమినల్ చర్యలు తప్పవని ఎస్సై ఎస్కే రహీముల్లా వాహనదారులను హెచ్చరించారు. గురువారం కలికిరి మండలంలో నాకా బంధీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు కచ్చితంగా తమ వాహనాలకు సంబంధించి రికార్డులు సక్రమంగా పెట్టుకోవాలన్నారు. డ్రైవర్లు లైసెన్సు కలిగి ఉండాలన్నారు. వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను అక్రమంగా తరలించకూడదన్నారు. జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు నాకా బంధీ నిర్వహించి వాహనాలు తనిఖీ చేస్తూ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మధుసూధనాచారి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 12, 14 వార్డులలో వార్డు బాట కార్యక్రమం



పీలేరు, డిసెంబరు 14 ప్రభాతవార్తః

పట్టణంలోని 12, 13 వార్డులలో వార్డు బాట కార్యక్రమంలో భాగంగా గురువారం వార్డులలో పారిశుద్ధ్య కార్యక్రమం, చిన్నకాలువలు, వీధిలైట్లు, నీటి సమస్యలు తక్షణమే పరిష్కరిస్తూ సర్పంచి జీనత్‌షఫీ ముస్లిం మైనారిటీ జనరల్ సెక్రటరీ హుమయూన్, ఈవో ప్రసాద్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జైపాల్‌రెడ్డి, వార్డుమెంబర్లు 12వ వార్డు శ్రీనాథరెడ్డి, 13వ వార్డు కళావతి, వలంటీర్లు, భాను ప్రకాష్, కోమల,అశ్విని, అలీఖాన్, భాస్కర్, ఎలక్ట్రీషియన్‌లు ముబారక్, ఆసిఫ్, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ దీక్షలకు కాంగ్రెస్ సంఘీభావం



మదనపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

అంగన్‌వాడీ కార్యకర్తలు చేపడుతున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ పాల్గొని సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్, స్వీపర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యలపై అంగన్‌వాడీ కార్యకర్తలు గత మూడు రోజులుగా సమ్మె చేపడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని వారు తెలిపారు. ప్రజాసమస్యలు పట్టించుకోని ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయన్నారు. ఉద్యోగులను విస్మరిస్తే ప్రభుత్వాలకు పుట్టగతులుండవన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ అధ్యక్షులు వై.సురేంద్రరెడ్డి, శరత్‌కుమార్‌రెడ్డి, పాలేటి మహబూబ్‌ఫీర్, రవి, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

## మల్లయ్యకొండ హుండీ ద్వారా రూ.6,66,450 ఆదాయం



తంబళ్లపల్లె, డిసెంబరు 14, ప్రభాతవార్త:

తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండలో వెలసిన మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకలు హుండీ ద్వారా రూ.6,66,450 ఆదాయం వచ్చినట్లు మల్లయ్యకొండ ఛైర్మన్ కేఆర్ మల్‌రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం ఆలయ కమిటీ ఇన్‌స్పెక్టర్ రవి కిరణ్ కుమార్‌రెడ్డి, ఈవో రమణ ఆధ్వర్యంలో శివాలయం ప్రధాన హుండీలో భక్తులు సమర్పించిన ఆదాయాన్ని లెక్కించారు. ఈ ఏడాది సెప్టెంబరు 16వ తేదీ నుంచి నిన్నటి వరకు భక్తులు సమర్పించిన సొమ్ము రూ.6,66,450 ఆదాయం వచ్చింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లయ్య కొండ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో కొండ చివరిని అభివృద్ధి చెంది భక్తుల ఆదాయం సైతం గణనీయంగా పెరుగుతుండడం హర్షనీయమన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, అర్చకులు ఈశ్వరయ్య, మల్లికార్జున, వాటర్‌మెన్, ఈశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వికసిత్‌తో అర్హులందరికి సంక్షేమ పథకాలు

బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్



మదనపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులందరికి సంక్షేమ పథకాలు మంజూరు కానున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ తెలిపారు. సోమవారం రూరల్ మండలంలోని సిటిఎం గ్రామ పంచాయితీ నందు వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఈఓఆర్‌డి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమం వల్ల అర్హత ఉండి లబ్దిపొందకుండా మిగిలిపోకూడదన్న లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. నిరుపేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానంచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆనంద పార్థసారధి, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్, మండలస్థాయి అధికారులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని విస్మరించిన వైకాపా ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే రమేష్



మదనపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

గ్రామాల్లో సర్పంచ్‌ల నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టించి గ్రామీణాభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. గురువారం టిడిపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ మాజీ సర్పంచ్‌లు, సంస్థాగత సభ్యులతో రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి పథకంలో నడిస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. సర్పంచ్ నిధులను పక్కదారి పట్టించడంతో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. వైసిపి పాలనలో ప్రజలే కాదు ప్రజాప్రతినిధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో చంద్రబాబునాయుడు సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయిస్తే జగన్ ప్రభుత్వం పంచాయితీరాజ్ నిధులను కూడా గ్రామాభివృద్ధికి కేటాయించకుండా పక్కదారి పట్టిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బరామయ్య, మల్లికార్జున గౌడ్, సర్పంచ్‌లు కవిత, ప్రభాకర్, వెంకటరమణ, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ దీక్షలకు టిడిపి, జనసేన మద్దతు



మదనపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

అంగన్‌వాడీ కార్యకర్తలు చేపడుతున్న సమ్మెకు మద్దతుగా జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి, తెలుగుదేశం పార్టీ రాజంపేట అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉల్లిగడ్డకు, ఉర్లగడ్డకు తేడా తెలియని ముఖ్యమంత్రి అంగన్‌వాడీ సమస్యలు ఎలా తెలుస్తాయని వారు ఎద్దేవా చేశారు. ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీరి సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్, నాయకులు లక్ష్మీపతి, జగదీష్, చంద్రశేఖర్, టిడిపి నాయకులు రాటకొండ మధుబాబు, భాస్కర్, రామక్రిష్ణ, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూతపడ్డ అంగన్‌వాడీ కేంద్రాలు

రామసముద్రం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :



అంగన్‌వాడీ కార్యకర్తలు గత మూడు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మదనపల్లెలోని సిడిపిఓ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీంతో మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు మూత పడ్డాయి. పోషకాహారంలో భాగమైన పాలు, గుడ్లు, చెడిపోయే అవకాశం ఉంది. పిల్లలకు విద్యాబోదన జరగలేదు. ఇదిలా ఉండగా అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె దృశ్యకేంద్రాలు నడపడానికి స్థానిక గ్రామ సచివాలయ సిబ్బందిని ఉపయోగించే ప్రయత్నంలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు.

## నేతన్ననేస్తంకు లంచం తీసుకొంటూ ఏసీబీకి చిక్కిన వేల్ఫేర్ అసిస్టెంట్

మదనపల్లెక్రైం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :



మదనపల్లె మండలం కోళ్ళబైలు గ్రామ పంచాయితీ సచివాలయం-2లో పనిచేస్తున్న వేల్ఫేర్ అసిస్టెంట్ కుమార్ నేతన్న నేస్తంకు ఏసీబీ దాడులు నేతన్ననేస్తం పథకంకు సంబంధించి లంచం తీసుకుంటుండగా గురువారం ఏసీబి డిఎస్‌పి ప్రశాంతి ఆధ్వర్యంలోన వేల్ఫేర్ అసిస్టెంట్ కుమార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు.

## ఎన్‌పీటిఈఎల్ ఆన్లైన్ పరీక్షల్లో మిట్స్ అధ్యాపకులు



కురబలకోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 45మంది అధ్యాపకులు జాతీయ స్థాయిలో జరిగిన ఎన్‌పీటిఈఎల్ ఆన్‌లైన్ పరీక్షల్లో టాపర్లగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. జులై నుంచి డిసెంబర్ వరకు సంబంధించిన ఎన్‌పీటిఈఎల్, స్వయం సంయుక్తంగా నిర్వహించిన ఈ పరీక్షల్ల 80శాతం మార్కులు సాధించి టాపర్లుగా నిలిచినట్లు ఆయన తెలిపారు. ప్రతిభను కనపరచిన అధ్యాపకులను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్ యువరాజ్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## ఎస్ఈబీ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

ఎస్ఈబీ అడిషినల్ ఎస్పీ డాక్టర్ బీవి.రాజ్‌కమల్



పీలేరు, డిసెంబరు 14 ప్రభాతవార్తః

స్థానిక ఎస్ఈబీ స్టేషన్‌ను అన్నమయ్య జిల్లా ఎస్ఈబీ అడిషినల్ ఎస్పీ డాక్టర్ బీవీ.రాజ్‌కమల్ గురువారం ఎస్ఈబీ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా పలు కేసులలో సీజ్‌చేయబడిన వాహనాలు, రికార్డులు పరిశీలించారు. అనంతరం నాలుసారా తయారీ, విక్రయాలు, అక్రమ మద్యం జాడ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసులలో ఎక్కువసార్లు పట్టుబడితే పీడీ యాక్టు కేసులు పెట్టాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ట్రైనింగ్ అసిస్టెంట్ ఎన్‌ఫోర్సుమెంటు సూపరింటెండెంట్ వినోద్‌కుమార్ నాయక్, పీలేరు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీనరసయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం



పీలేరు, డిసెంబరు 14 ప్రభాతవార్తః

వాల్మీకిపురం ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఇందన పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కళాశాల ఫిజిక్స్ అధ్యాపకులు గురుప్రసాద్ మాట్లాడుతూ పునరుత్పాదన లేని ఇంధనాలైన గ్యాస్, డీజిల్, పెట్రోలు, బొగ్గు వంటి వాటిని తక్కువగా వినియోగించాలని పునరుత్పాదకాలైన సౌరశక్తి గాలిమర నుంచి శక్తిని ఉత్పాదకత వంటి వాటిని ఎక్కువగా వినియోగించాలని తెలియజేశారు. అధ్యాపకులు విజయలక్ష్మీ మాట్లాడుతూ అనవసరంగా లైట్లు, ఫ్యాన్లు, హీటర్లు వాడరాదని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ పెద్దప్పరాజు, ఎల్ నారాయణస్వామి, రేణుక, సుదర్శన్, జ్యోతి, ప్రవీణ్‌కుమార్, అధ్యాపక బందం పాల్గొన్నారు.

## కోటపల్లె బాలిక ఉన్నత పాఠశాలలో నీటి సమస్య పరిష్కారం



పీలేరు, డిసెంబరు 14 ప్రభాతవార్తః

స్థానిక కోటపల్లె బాలికల ఉన్నత పాఠశాలలో నీటి సమస్య ఎక్కువగా ఉందని బాలికలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని సర్పంచి జీనత్‌షఫీ దష్టికి ప్రధానోపాధ్యాయురాలు తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన సర్పంచి కొత్తమోటరు తెప్పించి బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు, ఉపాధ్యాయులకు నీటి సౌకర్యం కల్పించి సమస్యను పరిష్కరించారు. తాగునీటి సమస్య పరిష్కరించినందుకు సర్పంచి జీనత్‌షఫీకి ఉపాధ్యాయులు, విద్యార్థులు కతజ్ఞతలు తెలిపారు. సర్పంచి వెంట ఎంపీ పీఆర్ఓ ఉదయ్, పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

## అంగన్వాడీ టీచర్లు, ఆయాలను మోసం చేసిన జగన్ ప్రభుత్వం

కమలాపురం, డిసెంబర్ 14ప్రభాతవార్త:

2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర చేస్తూ మీకు నేను ఉన్నానంటూ పక్క రాష్ట్రాలతో పోలుచుకుంటే అన్ని విధాలుగా మీకు జీతభత్యాలు పెంచుతామని హామీ ఇచ్చి, నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని టీడీపీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు న్యాయం చేయలేని ముఖ్యమంత్రి 5 కోట్ల ఆంధ్రుల జీవితాలను ఏ విధంగా ఉద్ధరిస్తాడని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్, కాపునాయకుడు దాది రామయ్య, ప్రసాద్, కొండారెడ్డిలు

## జనసేన బలోపేతానికి కృషి చేయండి

నాదెండ్ల మనోహర్‌ను కలిసిన చంద్రమౌళీ



రామాపురం, డిసెంబరు 14, ప్రభాతవార్త:

రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కొత్తపల్లికి చెందిన బాలిశెట్టి చంద్రమౌళి గురువారం జనసేన రాజకీయ వ్యవహారాల ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను విజయవాడలోని జనసేన పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని చంద్రమౌళీని కోరారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ ప్రజల్లో విశ్వాసం ప్రజల పక్షాన పోరాటం ప్రజా సమస్యల పరిష్కారం అన్నదాతల సమస్యలు మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని నాదెండ్ల మనోహర్ కోరినట్లు చంద్రమౌళీ చెప్పారు. అలాగే నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ అభిమానులు అధికంగా ఉండడంతో వారందరినీ ఐకమత్యంగా కలుపుకొని వారిలో రాజకీయ చైతన్యం తీసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు. వీరందరినీ పార్టీలోకి తీసుకొచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేయాలనిన ఆయన తెలిపారు. సామాజిక వర్గంతో పాటు పవన్ కల్యాణ్ అభిమానులను అన్ని కులాల వారిని కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఆయన వెంట జనసేన రాష్ట్ర కన్వీనర్ దానంశెట్టి నాగేంద్ర, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్ పోటీల్లో మొదటి స్థానంలో జి. నాయబ్ రసూల్

కమలాపురం, డిసెంబర్ 14ప్రభాతవార్త:

స్థానిక సిఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పిజీ కళాశాల విద్యార్థులు ఈనెల 12వ తేదీ యోగివేమన విశ్వవిద్యాలయంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పి. రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బాడీ బిల్డింగ్ పోటీలలో పాల్గొని జి. నాయబ్ రసూల్ బెస్ట్ ఫిజిక్ 85 కిలోల విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు. అలాగే పవర్ లిఫ్టింగ్‌లో 93 కిలోల విభాగంలో మూడవ స్థానం రాగా వెయిట్ లిఫ్టింగ్ 89 కిలోల విభాగంలో రెండవ స్థానంలో రాణించడం విశేషం. మరో విద్యార్థి బి. గోపిచంద్ బెస్ట్ ఫిజిక్ 60 కిలోల విభాగంలో రెండవ స్థానంలో నిలవగా, కె. చంద్రశేఖర్ బెస్ట్ ఫిజిక్ 65 కిలోల విభాగంలో మూడవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పల్లా కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ ఖాదర్, జిమ్ మాస్టర్ సుమన్, విద్యార్థులను అభినందించారు.

## ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ



కలకడ, డిసెంబరు 14 ప్రభాతవార్తః

స్థానిక ఏపీ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఎంపీపీ శ్రీదేవిరవికుమార్ ఉపాధ్యాయులతో సమావేశమై మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణతశాతం గురించి చర్చించి ప్రతి విద్యార్థి బాగా చదివే విధంగా కషిచేయాలని, మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులతో మాట్లాడి హాస్టల్‌లో శుభ్రంగా ఉండాలని మంచి అలవాట్లు నేర్చుకోవాలని బాగా చదువుకోవాలని మిడ్ డే మిల్స్ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు అశ్రద్ధ చూపకుండా సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలని సీజినల్ వ్యాధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మునీంద్రనాయక్, ఏపీఎం రమేష్, ఎంఈఓ-2 రామచంద్రారెడ్డి ,ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద అవగాహన సదస్సు

పీలేరు, డిసెంబరు 14 ప్రభాతవార్తః

స్థానిక షీ సంస్థ మరియు సురక్ష అకాడమి విజయవాడ వారి ఆధ్వర్యంలో పీలేరులోని పాలసీతలీకరణ కేంద్రంలో ఆయుర్వేదంపై ఉచిత అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పీవీయస్ లక్ష్మీ ఓ ప్రకటనలో తెలిపారు. 17 వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు అవగాహన సదస్సు జరుగుతంది, తమ వద్దకు వచ్చే యోగా విద్యార్థులు అధిక మొత్తంలో మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారని గమనించిన షీ సంస్థ వారు ప్రత్యేకంగా విజయవాడ నుంచి ఆయుర్వేద శాస్త్రంలో 40 సంవత్సరాలు అనుభవం కలిగిన నిపుణులను పిలిపించి మోకాళ్ల నిప్పులకు ఆయుర్వేదంలో ఉన్నటువంటి సరైన ట్రీట్‌మెంటు ఆపరేషన్ అవసరం లేనటువంటి విధానాన్ని గురించి తెలియజేసి అవగాహన కల్పించారన్నారు. ప్రస్తుతం ప్రపంచం అంతా ఆయుర్వేదం వైపుచూస్తోంది, కరోనా కాలం నుంచి కషాయాలు, ఇమ్యూనిటి పెంచే లేహ్యాలు, రసాయనాలు, పంచకర్మ చికిత్సలు ప్రాధాన్యత పెరిగింది. 5వేల సంవత్సరాల నాటి ఆయుర్వేద వైద్యం నేటికీ కొత్త వ్యాధులకు కూడా చక్కని శాస్త్రీయ వైద్యం అందిస్తుందన్నారు.

## ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేద్దాం

– మున్సిపల్ కమిషనర్ మనోహర్

బి.కొత్తకోట, డిసెంబరు 14, ప్రభాతవార్త:

బి.కొత్తకోట మండలంలో ఈనెల 26 నుంచి జరిగే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల కార్యక్రమాలను విజయవంతం చేయాలని బి.కొత్తకోట మున్సిపాలిటీ కమిషనర్ బి.కొత్తకోట మున్సిపాలిటీ కమిషనర్ మనోహర్ పిలుపునిచ్చారు. గురువారం బి.కొత్తకోట బాలుర హైస్కూల్లో జరిగిన ఆడుదాం ఆంధ్ర అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు 15 సంవత్సరాలు పైబడి క్రీడాకారుల కోసం రిజిస్ట్రేషన్‌లను ఈనెల 17 వరకు పొడిగించినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ అర్థం ఆంధ్ర కార్యక్రమాలలో సచివాలయ అధికారులు, హై స్కూలు హెడ్మాస్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడలపై శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ విషయమై ఆడదామా ఆంధ్ర కార్యక్రమం నిర్వహణపై హాజరైన అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఎంఈవో రెడ్డిశేఖర్, భీమేశ్వరాచారి, ఇన్‌ఛార్జి ఈవో ఆర్డీ ఈశ్వర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కలవకూరి రమణ

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 14ప్రభాతవార్త:

వైఎస్సార్ ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కలకూరి రమణ నియమించబడ్డారు. ఈ సందర్భంగా గురువారం కలవకూరి రమణ మాట్లాడుతూ నాపైన నమ్మకం ఉంచి బాధ్యతయుతమైన వైఎస్సార్ ఎస్‌యూ ప్రధాన కార్యదర్శి నన్ను నియమించినందుకు ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. నన్ను ప్రోత్సహించిన ఎమ్మెల్సీ డి.సి. గోవింద్ రెడ్డి, విజయ ప్రతాప్ రెడ్డి, కర్రెట్ రమణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేస్తూ నాకు ఇచ్చిన ఈ బాధ్యతను బాద్యతాయుతంగా నిర్వహిస్తానని తెలియచేస్తున్నానన్నారు.

# అంగన్వాడీ టీచర్లపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు




పోరుమామిళ్ల ,డిసెంబర్14 ప్రభాతవార్త :

అంగన్వాడీ టీచర్లపై బొబ్బిలి ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కడపజిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మిదేవి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్లు పేర్కొన్నారు. గురువారం నాటికి3వ రోజుకు చేరుకున్న అంగన్వాడీ ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు ధర్నా చేస్తుంటే ఒళ్లు బలిసి చేస్తున్నారా అనిబొబ్బిలి ఎమ్మెల్యే పేర్కొన్నడం సరికాదని, ఆయన ఇంట్లో మహిళలు ఉన్నారని, అంగన్వాడీ టీచర్లు మహిళలే అని పేర్కొన్నారు. ఆయన బేషరుతుగా క్షమాపణ చెప్పకపోతే వారి ఇంటి ముందు ధర్నాకు దిగుతామన్నారు. ఈ ప్రభుత్వంలో అంగన్వాడీలకు అంతా అన్యాయమే జరుగుతోందని, తమకు అందాల్సిన బకాయిలు తక్షణమే చెల్లించి, తమను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంటు బెనిఫిట్ను కల్పించకపోతే ధర్నాను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీటీయూ జిల్లా కమిటి సభ్యులు ఓబులాపురం విజయమ్మ, దస్తగిరమ్మ, జో ్యతమ్మ, రేణుకమ్మ, లక్ష్మిదేవి, అధిక సంఖ్యలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# జలకళ పథకం కింద మోటారు పంపులు పంపిణీ



పోరుమామిళ్ల ,డిసెంబర్14 ప్రభాతవార్త :

వైఎస్సార్ జలకల పథకం కింద అర్హత సాధించిన కాశినాయన మండలం, కలసపాడు, పోరుమామిళ్ల మండలాలకు చెందిన చిన్న, సన్నకారు రైతులకు ఎమ్మెల్సీ గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు గురువారం మోటారు పంపులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మాటలప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, ఇప్పటికే మన ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా కింద సాయం చేస్తూ ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి వారికి ఊతమిస్తోందన్నారు. ఈ సందర్భంగా రైతులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో 3 మండలాలకు సంబంధించిన ఎంపీపీలు, జడ్పీటీసీలు మరియు జేసీఎస్ కన్వీనర్, సర్పంచ్లు, ఎంపీటీసీలు, రైతులు ఆపాల్గొన్నారు.

# అంగన్వాడీలపై అసభ్యంగా మాట్లాడిన ఎమ్మెల్యేలు క్షమాపణ చెప్పాలి

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 14, ప్రభాతవార్త:

అంగన్వాడీలపై అసభ్యకరంగా మాట్లాడిన రైల్వే కోడూరు బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీనివాసులు చిన్న అప్పలనాయుడు క్షమాపణ చెప్పాలని ఐసీడీఎస్ లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి డిమాండ్ చేశారు. 3వ రోజు సమ్మెలో భాగంగా గురువారం లక్కిరెడ్డిపల్లెలో మోకాలిపై నిలబడుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరిద్దరి ఎమ్మెల్యేలను ప్రజలు కాకుండా అంగన్వాడీ కార్యకర్తలు, వారి కుటుంబాలు కూడా ఓట్లు వేసి గెలిపించాలని అది వారు గుర్తుంచుకోకుండా మరిచిపోయారన్నారు. అలాంటి వారిని అసభ్యకరంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తక్షణం వారి ఎమ్మెల్యేలు క్షమాపణ చెప్పాలని లేకుంటే వారికి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రభావతి, ఓబులమ్మ, లక్ష్మీదేవి, శ్రీవాణి, రుక్మిణి, చిట్టి, నాగవల్లి పాల్గొన్నారు.

# దివ్యాంగులకు టీవీ వితరణ



లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 14, ప్రభాతవార్త:

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లిలోని భవిత కార్యాలయంలో చదువుతున్న దివ్యాంగులకు ఉపాధ్యాయులు మూడే సుర్యుడు నాయక్ బుక్కే కృష్ణవేణి దంపతులు గురువారం దివ్యాంగులకు రూ.10వేలు విలువ చేసే టీవీని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ దివ్యాంగులకు చేయూతనివ్వడం వారి తోడ్పాటుకు దోహదపడడం ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రభుత్వం కదలలేని దివ్యాంగులకు రూ.3వేలు ఇంటి వద్దకు ఇవ్వడం అలాగే పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఆటో ఛార్జీలు ఇవ్వడం దీంతో విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని మంచి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. దివ్యాంగులకు చేయూతనివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ హైస్కూలు ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రెడ్డన్న, సుజాత, సుబ్బలక్ష్మమ్మ, ఐఈడీ ఉపాధ్యాయులు రామ్మోహన్, మనోహర్, ఉపాధ్యాయులు జయంతి, వరలక్ష్మి, మహాలక్ష్మి, నారాయణ నాయక్, జయంతి ఉమాబాయి, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు పరిశీలన



దువ్వూరు, డిసెంబరు 14, ప్రభాతవార్త:

వచ్చే ఏడాది జరిగే సాధారణ ఎన్నికలకు గాను పోలింగ్ కేంద్రాలను మండల తహసీల్దారు రమాకుమారి గురువారం పరిశీలించారు. గోపులాపురం, ఎర్రబల్లె తదితర పోలింగ్ కేంద్రాలు పరిశీలించి అక్కడి పరిస్థితులు, సౌకర్యాలు తనిఖీ చేశారు. అనంతరం దువ్వూరు సచివాలయం–2లో బీఎల్ఓలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఎల్ఓలు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలించి ఏవైనా తప్పులుంటే సరిదిద్దాలన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఆ దిశగా బీఎల్ఓలు పనిచేయాలన్నారు. చేర్పులు, మార్పులు, తొలగింపులు క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డీటీ బాల నారాయణస్వామి, ఆలీఖాన్, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సూచనల మేరకు ఆసుపత్రి నిర్మాణం పనులు పరిశీలన

– రూ.23కోట్లతో రాయచోటి వంద పడకల ఆసుపత్రి

– ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బేపారి మహ్మద్ ఖాన్

రాయచోటి రూరల్, డిసెంబరు 14, ప్రభాతవార్త:




సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్థాయిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతోనే ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి నాయకత్వంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం తుది దశకు చేరుకుందన్నారు. అన్నమయ్య జిల్లా వైకాపా విభాగం మైనార్టీ అధ్యక్షులు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బేపారి మహ్మద్ ఖాన్, రాయచోటి పట్టణంలో రూ.23కోట్లతో తుది దశకు చేరుకున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్ సుకుమార్, సీనియర్ వైద్యులు బండారు కిరణ్కుమార్, ఇంజినీరింగ్ శాఖ డీఈఈ రాజగోపాల్రెడ్డి, కాంట్రాక్టర్ కార్తీక్లతో కలిసి వారు ఆసుపత్రి ప్రాంగణంలోని రోడ్లను భవన నిర్మాణాలను పరిశీలించి పలు విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల వైద్య సదుపాయాల కోసం కేటాయించిన గదులతో పాటు ఆపరేషన్ థియేటర్, లిఫ్ట్, ల్యాబ్, రిసప్షన్లను కూడా పరిశీలించారు. రూ.40లక్షల నిధులతో అదనంగా నిర్మిస్తున్న ఐపీహెచ్ ల్యాబ్ను రూ.25లక్షల నిధులతో ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి భవనం పనులను నిర్మాణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21వ ఏపీ సీఎం జగన్మోహన్రెడ్డి జన్మదినోత్సవం రోజున ప్రారంభం చేసి రోగులకు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి పెట్టుకున్నారన్నారు. అయితే ఇంజినీరింగ్, గుత్తేదారులు ఒక వారం సమయం ఇచ్చినట్లయితే నిర్మాణాలు పూర్తి చేసి అప్పగిస్తామని తమకు తెలియజేశారన్నారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వారి నిర్ణయాన్ని తెలియజేసిన తరువాతే వారి నిర్ణయాన్ని మీకు స్పష్టంగా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం డైరెక్టర్ సాయి, వైకాపా నాయకులు సలీం, బేపారి, జబీవుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు పీజీఎస్ సర్టిఫికెట్ తప్పనిసరి



రాయచోటి రూరల్, డిసెంబరు 14, ప్రభాతవార్త:

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు పీజీఎస్ ఆర్గానిక్ సర్టిఫికెట్ పొందడం వల్ల మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులను 25% అదనంగా అమ్ముకోవచ్చని అన్నమయ్య జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు దిన్నెపాడు రవిరాజు పేర్కొన్నారు. రాయచోటి ఎన్జీవో హోంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పీజీఎస్ సర్టిఫికేషన్ పట్ల కలిగే లాభాలను ఎన్ఎఫ్ఏ పున్నారావు తెలిఎపారు. ప్రకృతి రైతులకు వరం అన్నారు. తద్వారా ఎరువులు, పురుగు మందులు వాడకుండా ప్రకృతిసేద్యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించడం ప్రకృతి వ్యవసాయ రైతులకు చాలా మంచిదని వాటి వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు.కార్యక్రమంలో డీపీఎం రామకృష్ణంరాజు, సీనియర్ టీఎల్ ప్రభాకర్, ఎన్ఎఫ్ఏ పున్నారావు, పవన్, అశోక్, అన్ని మండలాల యూనిట్ ఇన్ఛార్జిలు మార్కెటింగ్ ఎంటీఎస్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

# సురక్ష బీమా యోజన పథకం లబ్ధిదారులకు వరం

– మేనేజర్ కె.మంజుల

రామాపురం, డిసెంబరు 14, ప్రభాతవార్త:

సురక్ష బీమా యోజన పథకం అకౌంట్ లబ్ధిదారులకు వరం లాంటిదని రామాపురం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ మంజుల అన్నారు. మండలంలోని నాలుగు చోట్ల పంచాయతీ బీసీ కాలనీకి చెందిన గంపా శ్రీనివాసులు ఇటీవల ప్రమాదశాత్తు మరణించాడు. గురువారం శ్రీనివాసులు కుటుంబానికి రూ.2లక్షలు ప్రమాద బీమా చెక్కును తన భార్య రెడ్డమ్మ ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఏపీజీబీలో ఖాతా కలిగి సురక్ష బీమా యోజన కింద రూ.20 జమ చేయడం జరిగిందని దీని వలన శ్రీనివాసులు కుటుంబానికి రూ.4లక్షలు ప్రమాద బీమా మంజూరైందని అందులో రూ.2లక్షలు ప్రమాద బీమా మొదటి విడతగా అందజేయడం జరిగిందని మేనేజర్ మంజుల తెలిపారు. రూ.20తోనే తన కుటుంబం కొంత వరకు రూ.4లక్షల బీమా సొమ్ముతో నిలదొక్కుకోవడం జరిగిందన్నారు. బ్యాంకులో ఫ్యామిలీ హెల్త్కేర్ పథకాలు కూడా ఉన్నాయని ఈ పథకం ద్వారా కుటుంబంలో ఎవరికి అనారోగ్యం కలిగినా నిర్ణీత కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందేందుకు వీలుంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ సిబ్బంది వినూత్న నిరసన

దువ్వూరు, డిసెంబరు 14, ప్రభాతవార్త:



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ గతంలో పాదయాత్ర సమయంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతున్నామన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిపిట్స్ ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. ఈ సమస్యను పరిష్కరించకుండా అనవివేత ధోరణి ఎంత వరకు సమంజసమన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, అంగన్వాడీ కేంద్రాలకు అనేక యాప్లు ఇచ్చారని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శివరాం, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ అధికారంలోకి వస్తే గ్రామాలు అభివృద్ధి చేస్తాం

పాదయాత్రలో టీడీపీ యువనేత

బద్వేలు ,డిసెంబర్14 ప్రభాతవార్త :

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అభివద్ధి పథంలో నడిపిస్తామని 8వ రోజు పాదయాత్రలో యువనేత రితేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పోరుమామిళ్ల మండలంలోని ఈదుళ్లపల్లె, కట్టకిందపల్లె , దుగ్గాయపల్లె, ముసల్రెడ్డిపల్లె, కవలకుంట్ల గ్రామాలలో పాదయాత్ర చేపట్టారు. ప్రజలు పెద్ద ఎత్తున నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా యువనేత రితేష్రెడ్డి మాట్లాడుతూ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఏ గ్రామం వెళ్లినా అభివృద్ధి కనపడడం లేదని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, అధికారులకు కూడా పనులు లేక ఖాళీగా ఉండాల్సిన దుస్తితి ఏర్పడిందన్నారు. నియోజకవర్గంలో వెయ్యికోట్లతో అభివృద్ధి చేశామని చెప్పే వైసీపీ నాయకులకు ఆ అభివృద్ధి ఎక్కడో చూపించాలని కోరారు. ఉపఎన్నికలలో ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేదని కేవలం మాటలతో ప్రజలను మభ్య పెట్టి ఓట్లు దండుకున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం ద్వారానే అభివృద్ధి సాధ్యమని అన్నారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేలు టీడీపీ అభ్యర్థి రోశన్న, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అందరూ సక్రమంగా పనిచేస్తేనే మండలానికి మంచిపేరు



పుల్లంపేట, డిసెంబరు 14 ప్రభాతవార్త

మండలంలో అందరూ కలిసి సక్రమంగా పనిచేస్తే మండలానికి మంచిపేరు వస్తుందని తహశిల్దారు నరసింహకుమార్ అన్నారు. గురువారం బూత్లెవల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఓటర్ల నమోదు విషయంలో సీరియస్గా ఉన్నారని, రాత్రి సమయాల్లోనైనా పనులు చేయించమంటున్నారని, కాబట్టి సకాలంలో స్పందించి వెంటనే వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో నమోదు తిరస్కరణ కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. బాగా పనిచేసే బిఎల్ఒలు హాజరయ్యారని, మిగిలినవారు హాజరు కాలేదని ఆయన పేర్కొంటూ బిఎల్ఒలకు తగిన సలహాలు, సూచనలను అందజేశారు. కొమ్మనవారిపల్లె గ్రామంలో 13 ఓట్లపై జగదీష్రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై ఆయన విచారణ నిర్వహించారు. ప్రభుత్వం ఏవిధంగా చెప్పిందో అదేవిధంగా రిజిస్టర్ పోస్టుద్వారా పంపి కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.

### ఫిర్యాదుపై స్పందించిన తహశిల్దారు

మండలంలోని దొండ్లోపల్లె గ్రామానికి చెందిన తమ్మెద గురవయ్యపై అదే గ్రామానికి చెందిన ఆచారి, గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదుపై తహశిల్దారు కుమార్ వెంటనే స్పందించారు. ఆచారి ఆ ఫిర్యాదులో గురవయ్య కుంటను ఆక్రమించారని, దారిలేకుండా చేశారని ఫిర్యాదు చేశారు. కుంటను పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామని తహశిల్దారు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే పుల్లంపేట సర్పంచ్ రోడ్డుకు మట్టి తోలుకోవడానికి పర్మీషన్ కావాలని తహశిల్దారును అభ్యర్థించారు. కార్యక్రమంలో బిఎల్ఒలు, తహశిల్దారు తదితరులు పాల్గొన్నారు.

# జగన్తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



బద్వేలు ,డిసెంబర్14 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని అబ్బరాతి వీధి సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు సంక్షేమ పథకాలు ప్రజలందరికీ దరిచేర్చడమే కాకుండా ప్రతి ఇంటికి పెన్షన్లు పంపిణీ చేసి సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను అందిస్తూ తక్షణమే సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నాయకుడు జగన్మోహన్రెడ్డి అన్నారు. అనంతరం వార్డు ఇన్చార్జి శింగసాని శివయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పెన్షన్లు, జగనన్న గృహాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సభ అధ్యక్షులైన గుర్రంపాటి సుందరరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, సగర కార్పోరేషన్ చైర్మన్ రమణమ్మ, బంగారు శ్రీనయ్య, వైస్ చైర్మన్ సాయిక్రిష్ణ, వార్డు నాయకులు సింగసాని రాజేష్, శివాలయం ట్రస్ట్బోర్డు చైర్మన్ రఘురామిరెడ్డి, కౌన్సిలర్ రత్నమ్మ, మౌలాలి, వెంకటసుబ్బయ్య, సాయిక్రిష్ణ, నాగేశ్వరరావు, ప్రవీణ్, సాయి, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పంట పొలాల సందర్శన

– అడిషనల్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వసంతకుమారి




పెండ్లిమర్రి, డిసెంబరు 14, ప్రభాతవార్త:

మండలంలోని పాత సంగటిపల్లి గ్రామ సమాఖ్యలోని ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండిస్తున్న ఆదిలక్ష్మి అనే రైతు ఏటీఎం మోడల్ను జిల్లా సమాఖ్య ఎస్ ఈ మెంబర్లు సందర్శించారు. ప్రతి మహిళా సభ్యురాలు ఏటీఎం మోడల్ ఏ గ్రేడ్ మోడల్ మరియు కిచెన్ గార్డెన్లు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీపీఎం శైలజ, వెంకటేశ్వర్లు, ఏపీఎం గంగిరెడ్డి, ఎంటీ శోభారాణి, జిల్లా అధ్యక్షులు ఈసీ మెంబర్స్ ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది హాజరు కావడం జరిగింది.

# తైక్వాండో పోటీల్లో ఎ. నదిష్కు బంగారు పతకం

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 14ప్రభాతవార్త:

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్లో జరిగిన జాతీయ తైక్వాండో క్రీడా పోటీల్లో కడప జిల్లా పోరుమామిళ్ళ గ్రామంలోని వారియర్స్ అకాడమీ నుంచి ఎ. నదిష్ బంగారు పతకం సాధించాడు. ఈనెల 1, 2, 3 తేదీల్లో డ్రహాదూన్లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పథకం సాధించిన విద్యార్థిని వారియార్స్ అకాడమీ కోచ్ సి. సుభాష్, ఎస్. రఫీలను అభినందించారు. అలాగే దీపిక, పునీత్ ఈ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం జరిగింది. వీరందరీని జిల్లా తైక్వాండో కార్యదర్శి నాయబ్ రసూల్ అభినందించారు.

# సమ్మెలో అంగన్వాడీలు

పుల ంపేట, డిసెంబరు 14 ప్రభాతవార్త

మండలంలోని స్త్రీ శిశు సంక్షేమశాఖకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు సమ్మెలోకి దిగడంతో 71 సెంటర్లు గురువారం మూతపడ్డాయి. మినీ అంగన్వాడీలు 7 కాగా మెయిన్ అంగన్వాడీలు 64 ఉన్నట్లు సూపర్వైజర్ మణెమ్మ పేర్కొన్నారు. మండలానికి చెందిన ముగ్గరు అంగన్వాడి సూపర్వైజర్లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం ఉదయం ఎండిఒ కార్యాలయం చేరుకోవడం జరిగింది. ప్రస్తుతం అంగన్వాడి కార్యకర్తలకు 11500, ఆయాలకు 7 వేల రూపాయలు జీతం అందుతుందని, 26 వేల రూపాయలు కావాలని అంగన్వాడి కార్యకర్తలు అడుగుతున్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో అంగన్వాడి సిబ్బంది సమ్మెలోకి వెళ్లారు. దాంతో మండలంలో గర్భవతులకు, పిల్లలకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం కార్యక్రమం నిలిచిపోయింది.

# పాఠశాలలో గుంతలు పూడ్చివేత

పుల్లంపేట, డిసెంబరు 14 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం కస్తూర్బా బాలికల పాఠశాల ఆవరణంలో గుంతలు ఉండడంతో వాటిని పూడ్చే కార్యక్రమాన్ని గురువారం పుల్లంపేట మండల పరిషత్ అధ్యక్షులు బాబుల్రెడ్డి చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీరు నిలిచిపోవడంతో ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని జిల్లా కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకుపోవడంతో ఆయన స్పందించి నిధులు విడుదల చేయడంతో గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక తహశిల్దారు నరసింహకుమార్, మండల వ్యవసాయ సలహాదారు సుదర్శన్రెడ్డిలు గురువారం పరిశీలించినవారిలో ఉన్నారు.



చంద్రబాబును సన్మానిస్తున్న రాయచోటి టిడిపి మైనార్టీ నేత గాజుల ఖాదర్బాష

# అంగన్వాడీలపై ప్రభుత్వ బెదిరింపు చర్యలు దుర్మార్గం

తెదేపా శ్రేణులు




పీలేరు, డిసెంబరు 14 ప్రభాతవార్తః

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు వారి సమస్యలు పరిష్కారం కోసం సమ్మెచేస్తుంటే సమస్యలు పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమై బెదిరింపులకు పాల్పడటం దుర్మార్గపు చర్య అని తెదేపా శ్రేణులు మండల అధ్యక్షులు శ్రీకాంత్రెడ్డి, రాష్ట్ర బీసీ కార్యదర్శి పురం రామమూర్తి, మండల మాజీ అధ్యక్షులు అమరనాథరెడ్డి, పోలిశెట్టి సురేంద్ర తెదేపాశ్రేణులు ప్రభుత్వంపై మండిపడ్డారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్కుమార్రెడ్డి ఆదేశాల మేరకు అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పీలేరు పట్టణంలోని అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న వారికి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్దంగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలపై పని కట్టుకుని వేధించడం వారిపై కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. కొత్త అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ కార్డులు , మౌలిక సదుపాయాల కల్పన విధి నిర్వహణలో చనిపోతే కారుణ్య నియామకాలు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లుకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారన్నారు. తెదేపా అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు అంగన్వాడీ కార్యకర్తల గౌరవ వేతనాన్ని రూ.4200 నుంచి రెండు విడతల్లో 10500 పెంచారని గుర్తుచేశారు. తెదేపా అధికారంలోకి రాగానే అంగన్వాడీల యూనియన్లతో చర్చించి వారి సమస్యలు పరిష్కారం చేసే విధంగా చంద్రబాబు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు వెంకటరామయ్య, సాంబశివ, వెంకటేష్, రూప, సరళ, రెడ్డెమ్మ, శారద, యల్లమ్మ ఆదిలక్ష్మి నాగరత్న, శోభ తదితరులు పాల్గొన్నారు.

# పడమటికోన గ్రామంలో పర్యటించిన టీడీపీ యువనేత మండిపల్లి రాంప్రసాద్రెడ్డి



చిన్నమండెం, డిసెంబర్ 14(ప్రభాతవార్త):

మండల పరిధిలోని పడమటికోన గ్రామం బోటుకిందకాలనీలో గురువారం రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ సమస్యలపై చర్చించారు. అనంతరం బొగ్గుల రమణ గాలిసోదరులు సోమశేఖర, పెద్దన్న, బాబులు నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు, శేఖర్రెడ్డి,రాజు, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెల్లటూరు చెన్నకేశవ స్వామి ఆలయంలో అయ్యప్ప పడిపూజ

పెండ్లిమర్రి, డిసెంబరు 14, ప్రభాతవార్త:

మండలంలోని వెల్లటూరు గ్రామంలో వెలసిన చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం అయ్యప్ప స్వామి పడిపూజ గురుస్వామి, నాగమల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగరంగ వైభవంగా పాటలతో, శబరి మల అయ్యప్ప స్వామి పాటలతో భక్తి పారవశ్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. అలాగే అయ్యప్ప స్వామి భక్తులు శుక్రవారం శబరిమల వెళ్లనున్న నేపథ్యంలో ఈ పూజా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రమణారెడ్డి, అయ్యప్ప భక్తులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# తెరుచుకున్న అంగన్వాడీ కేంద్రాలు

దువ్వూరు, డిసెంబరు 14, ప్రభాతవార్త:

మండల పరిధిలో అంగన్వాడీ సిబ్బంది సమ్మెలోకి వెళ్లడంతో వాటిని తెరవాలని జిల్లా అధికారులు ఎంపీడీవోకు ఆదేశాలు జారీ కావడంతో గురువారం మండలంలో సుమారు 33 అంగన్వాడీ కేంద్రాలను సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, కార్యదర్శులు వాటి వద్దకు వెళ్లి బీగాలు పగలగొట్టి అంగన్వాడీ పిల్లలకు గుడ్లు తదితర పౌష్టికాహార వస్తువులు పంపిణీ చేశారు. దువ్వూరులో వీఆర్వో రమణారెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలు తెరిచారు. అక్కడున్న వివిధ రకాల వస్తువులు పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. సుమారు 35 కేంద్రాలు సచివాలయ కార్యదర్శులకు ఇచ్చినట్లు అధికారులు నివేదించారు. మిగతా కేంద్రాలు శుక్రవారం నుంచి పనిచేసేలా చూస్తామని కేంద్రాలకు వచ్చే పౌష్టికాహార వస్తువులు గర్భవతులు, చిన్నారులకు అందజేస్తామన్నారు. సిబ్బంది సమ్మెను విఫలం చేసేందుకు సచివాలయ సిబ్బందిని ప్రభుత్వం వాడుకుంటున్నట్లు తెలుస్తోంది.

# తగ్గిన టమోటా ధరలు : ఆందోళనలో రైతులు

రామసముద్రం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :



టమోటా ధరలు తుఫాన్ ప్రభావంతో గత వారం రోజులుగా తగ్గుముఖం పట్టాయి. బుధవారం టమో టాలకు గిట్టుబాటు ధర లేక రైతుకు కన్నీళ్ళు తెప్పిస్తున్నాయి. మదనపల్లె, పుగనూరు, వడ్డిపల్లె మార్కెట్యార్డుల్లో టమోటా కిలో రూ.8నుంచి 10ల వరకు ధరలు పలకింది. వర్షం వల్ల టమోటాకు ధరలు తగ్గాయని రైతులు చెబుతున్నారు. అంతేకాకుండా బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ లేకపోవడం వల్ల ధరలు తగ్గాయంటున్నారు. వారం రోజుల క్రితం కిలోరూ.25నుంచి 30ల వరకు ధర పలకింది. అలాంటిది తుఫాన్ వల్ల ధరలు తగ్గడంతో టమోటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అధిక ధరలు లేకపోయినా రైతుకు గిట్టుబాటు ధర ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. రైతు బాటుంటే రాజ్యం బాగుంటుందని పలువురు రైతులు అన్నారు. ధరలు ఉన్నప్పుడు నియంత్రణకు చర్యలు తీసుకొన్న ప్రభుత్వం ధరలు లేనప్పుడు గిట్టుబాటుకు చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.